# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 342 పేజీలు - 5 శుక్రవారం 01 నవంబర్ 2024


## దోమలగూడలో అగ్ని ప్రమాదం.. తప్పిన పెనుప్రమాదం

**తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 31:** దోమల్‌గూడలోని గగన్‌మహల్ రోడ్‌లో గురువారం రాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఓ అపార్ట్‌మెంట్‌కు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోని కొబ్బరి చెట్టుకు ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడి ఇతర చెట్లుకు పాకాయి. ఆ చెట్టు భవనానికి ఆనుకొని ఉండడంతో భయాందోళనకు గురైన అపార్ట్‌మెంట్ వాసులు వెంటనే కిందకి వచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక, విపత్తు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక యంత్రంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అధికారులు వెంటనే స్పందించడంతో పెనుప్రమాదం తప్పినట్లు అపార్ట్‌మెంట్ వాసులు పేర్కొన్నారు. టపాసులు కాల్చడంతోనే మంటలు అంటుకున్నట్లు స్థానికులు భావిస్తున్నారు.

## వన్ నేషన్-వన్ ఎలక్షన్
# అసాధ్యం: ఖర్గే



**తొలి అక్షరం/ఢిల్లీ:అక్టోబర్ 31:** దేశంలో వన్ నేషన్-వన్ ఎలక్షన్ అమలు చేయటం ఎట్టిపరిస్థితుల్లో సాధ్యం కాదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశంలో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'ను అతిత్వరలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు."పార్లమెంట్ ఏకాభిప్రాయం అవసరం కాబట్టి వన్ నేషన్- వన్ ఎలక్షన్ అమలు చేయటం అసాధ్యం. ముఖ్యంగా ప్రధాని మోదీ ఏమి చెప్పారో.. దానిని ఆయన చేయరు. ఎందుకంటే వన్ నేషన్-వన్ ఎలక్షన్ పార్లమెంట్ ముందుకు వచ్చినప్పుడు.. అందరి ఆమోదం తీసుకోవాలి. అప్పుడు మాత్రమే అమలులోకి వస్తుంది. ఒకే దేశం ఒక ఎన్నిక అమలలోకి రావటం అసాధ్యం' అని తెలిపారు.ఇవాళ సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి సందర్భంగా.. గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి మోదీ పూలమాలలు వేసి మోదీ నివాళులర్పించారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. " మేం ఇప్పుడు వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా పని చేస్తున్నాం. ఇది భారతదేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. అదేవిధంగా త్వరలో భారత్‌లో వన్ నేషన్-వన్ ఎలక్షన్‌తో పాటు కామన్ సివిల్ కోడ్ అమలు కానుంది" అని అన్నారు.ఇప్పటికే.. ప్రతిపక్షాలు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. అసాధ్యమైన ఆలోచన, ఫెడరలిజం, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నంగా మండిపడుతున్నాయి. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో రూపొందించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం సెప్టెంబర్ 18న ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

## సైనికులతో ప్రధాని మోదీ
# దీపావళి వేడుకలు



**తొలి అక్షరం/గుజరాత్,అక్టోబర్ 31:**ప్రతి ఏడాది దీపావళి పండుగను సైనికులతో గడిపే సంప్రదాయాన్ని ప్రధాని మోదీ ఈ సారి కూడా కొనసాగించారు. సరిహద్దుల్లో గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని అక్కడి కచ్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సరిహద్దు భద్రతా దళం, ఆర్మీ, నేవీ, వాయుసేన సిబ్బందితో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు.ఆర్మీ యూనిఫాం ధరించిన ప్రధాని.. కచ్‌లోని సర్ క్రీక్ ప్రాంతంలో గల లక్కీ నాలాకు బోటులో చేరుకున్నారు. అనంతరం బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందితో సమావేశమయ్యారు. సైనికులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చారు.. "కచ్‌వైపు పాక్ కన్నెత్తి చూసే? సాహసం చేయదు. ఇక్కడ రక్షణగా సుక్షితులైన సైనికులు ఉన్నారని వారికి తెలుసు అంటూ ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. "సర్ క్రిక్‌పై దాడికి గతంలో శత్రు దేశాలు కుట్రలు చేశాయి. ఇక్కడ రక్షణగా ఉన్న సైనికులుగా కుట్రలను తిప్పికొట్టారు." అని మోదీ అన్నారు.దేశ సరిహద్దుల్లో ఒక్క అంగుళం విషయంలోనూ కూడా రాజీపడలేని ప్రభుత్వం ఇప్పుడు ఉంది. దౌత్యం పేరుతో సర్ క్రీక్‌ను లాక్కోవాలనే కుట్ర గతంలో జరిగింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా నేను దానిని వ్యతిరేకించాను" అని ప్రధాని చెప్పారు. ప్రపంచం మొత్తం భారతదేశ శక్తిని చూస్తోందని ప్రధాని చెప్పారు.2014 నుంచి ప్రధాని పదవిని చేపట్టినప్పటి నుంచి నరేంద్ర మోదీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో గస్తీ కాస్తున్న సైనికులతో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. 2014లో సియాచిన్, 2015లో పంజాబ్ సరిహద్దు, 2016లో హిమాచల్ ప్రదేశ్‌లోని సుమ్‌డో, 2017లో జమ్మూ కాశ్మీర్‌లోని గురేజ్ సెక్టార్, 2018లో ఉత్తరాఖండ్‌లోని హర్సిల్, 2019లో జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరీ, 2019లో రాజస్థాన్, 2019లో కాశ్మీర్‌లోని నౌషేరా, 2019లో నౌషేరా, 2022లో జమ్మూ కాశ్మీర్‌లోని కార్గిల్, 2023లో హిమాచల్‌లోని లెప్చాలో పర్యటించారు.

# ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 31:**జార?ండ్ 81 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే రెండు దశల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది.తొలి దశలో 685 మంది అభ్యర్థులు పోటీ పడనున్నారు. నవంబర్ 13న 43 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 30న 38 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుండగా.. 634 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జార?ండ్ ప్రధాన ఎన్నికల అధికారి రవికుమార్ వెల్లడించారు.తాజాగా జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ల లిస్టును ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ విడుదల చేశారు. మొదటిదశ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లుగా ఉండనున్న వారిలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా ఉన్నారు. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్.. జార?ండ్ ఎన్నికల్లో విజయఢంకా మోగించాలని చూస్తోంది. కాంగ్రెస్ అగ్రనేతలంతా ఇక్కడ ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. లిస్టులో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా,కేసీ వేణుగోపాల్ సహా.. 40 మంది స్టార్ క్యాంపెయినర్లున్నారు.

# కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు.. 2025లో ప్రజల్లోకి వస్తారు: కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 31:** తెలంగాణ రాజకీయాలపై కేటీఆర్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. దీపావళి రోజున సోషల్ మీడియా(ట్విట్టర్) వేదికగా 'ఆస్క్ కేటీఆర్' పేరుతో ఈరోజు సాయంత్రం నుంచి నెటిజన్లతో కేటీఆర్ ముచ్చటించారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ మద్దతుదారులు, నెటిజన్లు అడుగుతున్న పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ.. దేశం, రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాలు దారుణంగా ఉన్నా యి. కుటుంబ సభ్యులను సైతం వదలడం లేదు. పాలిటిక్స్‌లోకి వారిని ఎందుకు లాగుతున్నారో ఇప్పటికీ నాకు అర్థం కాని విషయం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మేము ఇలా చీప్ పాలిటిక్స్ చేయలేదు. నా రాజకీయ జీవితంలో నా కుటుంబసభ్యులు, పిల్లలు ఎంతో ఇబ్బంది పడ్డారు. ఒక దశలో రాజకీయాల నుంచి వైదొలగాలని అనుకున్నాను. కానీ ప్రజల కోసం నిలబడి.. పోరాడాలని నిర్ణయించుకున్నాను. అందులో భాగంగానే నేను ఇప్పుడు మీ ముందు ఇలా ఉన్నాను.ఇదే సమయంలో కేసీఆర్ ఆరోగ్యంపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు. రోజూ మాకు మార్గనిర్దేశం చేస్తు న్నారు. 2025 తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు. కాంగ్రెస్ ప్రభు త్వానికి కేసీఆర్ కొంత సమయం ఇస్తున్నారు. నిజం చెప్పాలంటే ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి అంటూ ఏమీ లేదు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇచ్చిన హామీలన్నీ



నెరవేర్చే వరకు వదిలిపెట్టేది లేదు.అలాగే, ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి.. తర్వాత పార్టీ మారిన నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. పార్టీ మారిన పది స్థానాల్లో ఉప ఎన్నికలు వస్తాయి. అక్కడ బీఆర్ఎస్ నేతలే విజయం సాధిస్తారని అన్నారు.మహారాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయకపోవడంపై ఓ నెటిజన? ప్రశ్నించగా.. జాతీయ పార్టీ లైన కాంగ్రెస్, బీజేపీ పార్టీలను అసలు నమ్మకండి. విభజన రాజకీ యాలు చేయడంలో ఈ రెండు పార్టీలు ముందుంటాయి. స్థానిక పార్టీకే తమ మద్దతు ఉంటుందని.. ప్రజలు కూడా స్థానిక పార్టీలకే మద్దతు ఇవ్వాలన్నారు. రాహుల్ గాంధీని అసలు నమ్మవద్దంటూ కామెంట్స్ చేశారు. మరోవైపు.. బిల్డర్లను భయపెట్టి వారి వద్ద నుంచి డబ్బులు కలెక్ట్ చేసేందుకే హైడ్రాను ముందుకు తెచ్చారని అన్నారు.

# 'మహా' ఎన్నికలు

## తుది ఓటర్ల జాబితా విడుదల.. మహిళా ఓటర్లే అధికం



**తొలి అక్షరం/ముంబై:అక్టోబర్ 31:** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తోంది. ఈ నేపథ్యంలో అధికార మహాయుతి కూటమి (బీజేపీ, అజిత్ పవార్(ఎన్సీపీ), షిండే(శివసేన), ప్రతిపక్షాల మహా వికాస్ అఘాడీ కూటమి (కాంగ్రెస్, ఠాక్రే (శివసేన), శరద్ పవార్ (ఎన్సీపీ) ప్రచారంతో దూసుకుపోతున్నాయి.ఈ క్రమంలో తాజాగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసింది.ఇక.. తుది ఓటర్ల జాబితా ప్రకారం మహారాష్ట్రలో మొత్తం 9.7 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అందులో 4 కోట్లమంది పురుష ఓటర్లు, 4.7కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు పేర్కొంది. ఎన్నికల తేదీలు ప్రకటించిన అక్టోబర్ 15, అసెంబ్లీ ఎన్నికలకు ముందు నమోదుకు చివరి తేదీ అక్టోబర్ 19 మధ్య సుమారు 6.55 లక్షల మంది కొత్త ఓటర్లుగా నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉండటం గమనార్హం. కూటమి పార్టీల గెలుపులో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారని ఎన్నికల విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక.. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెలువడనున్నాయి.

# తెలంగాణలో రెండ్రోజుల పాటు మోస్తరు వర్షాలు



**తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 31:** తెలంగాణలో మరో రెండ్రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, హైదరాబాద్‌తో పాటు మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. బుధవారం దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 1.5 కి.మీ నుంచి 3.1 కి.మీ మధ్య కేంద్రీకృతమైన చక్రవాతపు ఆవర్తనం ఈ రోజు కూడా అదే ప్రాంతంలో కొనసాగుతున్నట్టు వెల్లడించింది.

## ఇందిరాగాంధీ వర్ధంతి, వల్లభాయ్ పటేల్ జయంతి



**తొలి అక్షరం/హైదరాబాద్ ,అక్టోబర్ 31:** మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిమాజీ ఉప ప్రధాని స్వర్గీయ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆ మహనీయులిద్దరికీ నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాలు - సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసనసభ్యుడు రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

## దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం...



**తొలి అక్షరం/వికారాబాద్,అక్టోబర్ 31:**వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన న లుగురు మైనర్ బాలులను...అమ్మాయి తల్లితండ్రుల ఫిర్యాదు తోపోలీసులుమైనర్లనుఅదుపులోకి తీసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల పోలీసులకు 'గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులు




**తొలి అక్షరం/ఢిల్లీ:అక్టోబర్ 31:** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ ఏడాదికి గానూ 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది.ప్రత్యేక ఆపరేషన్లు, దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్ తదితర విభాగాల్లో అసాధారణ ప్రతిభ కనపరిచిన పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను అందజేయనుంది. దేశవ్యాప్తంగా 463 మంది పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా అస్సాం, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలు, దిల్లీ, జమ్మూకశ్మీర్, చండీగఢ్ తదితర కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పోలీసులు, సీఆర్పీఎఫ్, సీబీఐ, ఎన్ఐఏ, ఎన్సీపీ, ఐటీబీపీ వంటి కేంద్ర సాయుధ బలగాల సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు ఎస్పీలు, తెలంగాణ నుంచి ఒక ఎస్పీతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పోలీసు కానిస్టేబుళ్లకు ఈ పురస్కారాలు దక్కాయి.

## ఉచిత బస్సు రవాణా పథకం పునఃసమీక్షపై సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు

**తొలి అక్షరం/ఢిల్లీ:అక్టోబర్ 31:** మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యా కీలక వ్యాఖ్య లు చేశారు. ఉచిత బస్సు రవాణా పథకాన్ని పునఃసమీక్ష చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. కొందరు మహిళలు టికెట్ డబ్బులు చెల్లిస్తామని ట్వీట్లు, మెయిళ్లు పెడుతున్నారని ఇటీవల డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చెప్పిన నేపథ్యంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేస్తారంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి.ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందించారు. అవన్నీ ఊహాగానాలేనని, తప్పుడు ప్రచారమని కొట్టిపారేశారు. అలాంటి ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదని ఆయన చెప్పారు. ఐదు గ్యారంటీల్లో భాగంగా గతేడాది నుంచి కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం శక్తి పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.



# హుస్నాబాద్‌లో దీపావళి లక్ష్మీదేవి పూజలో పాల్గొన్న మంత్రి పొన్నం...

**తొలి అక్షరం/సిద్దిపేట జిల్లా:అక్టోబర్ 31:** హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన దీపావళి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.క్యాంప్ కార్యాలయంలో లక్ష్మి పూజ కార్యక్రమం లో నియోజకవర్గ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు.అనంతరం కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి క్రాకర్స్ కలుస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలంగాణ వ్యాప్తంగా వ్యాపారస్తులందరికి ఆ లక్ష్మి దేవి కటాక్షం ఉండి ఆర్థిక సంక్షోభం నుండి సంపూర్ణంగా అన్ని రకాల పథకాలు అమలు చేసే విధంగా మహా లక్ష్మి పథకానికి ఆటంకం లేకుండా ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్న..తెలంగాణ వచ్చిన తరువాత మొదటి దీపావళి అమ్మవారిని కోరుకుంటున్న..హుస్నాబాద్ నియోజకవర్గ



ప్రజలందరు కూడా రాష్ట్ర ప్రజా పాలనలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే ధన లక్ష్మి కటాక్షం



అవసరం.పరిశ్రమలకు రైతులకు అన్ని రకాల వ్యాపారస్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి .

# వన్ నేషన్ వన్ ఎలక్షన్.. ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

**తొలి అక్షరం/అహ్మదాబాద్: అక్టోబర్ 31:**సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి సందర్భంగా.. జాతీయ ఐక్యతా దినోత్సవంతో పాటు దీపావళి పండుగ కూడా జరుపుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.ఈసారి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి చాలా ప్రత్యేకమైనదని అ?న్నారు. గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి మోదీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మోదీ ప్రసంగించారు."దీపావళి పండగ.. భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో అనుసంధానం చేయడం ప్రారంభించింది. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ బుధవారం వైట్‌హౌస్‌లో 600 మందికి పైగా ప్రముఖ భారతీయ అమెరికన్లతో దీపావళిని జరుపుకున్నారు. అనేక దేశాల్లో దీపావళి జాతీయ పండుగగా జరుపుకుంటున్నారు. "వన్ నేషన్, వన్ ఎలక్షన్" త్వరలో సాకారమవుతుంది. దేశంలోని



అన్ని ఎన్నికలను ఒకే రోజు లేదా నిర్దిష్ట కాలవ్యవధిలో నిర్వహించటమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. 'ఒక దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు త్వరలో లైన్ క్లియర్ అవుతుంది. ఈ ప్రతిపాదనకు ఈ ఏడాది ప్రారంభంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది చివర్లో జరగనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రతిపాదన సమర్పించనున్నాం.మేం ప్రస్తుతం 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' దిశగా పని చేస్తున్నాం. ఇది భారతదేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. భారతదేశ వనరుల సరైన ఫలితాన్ని ఇస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం కలను సాధించడంలో సాయపడుతుంది. భారతదేశం.. నేషన్ వన్ సివిల్ కోడ్, సెక్యులర్ సివిల్ కోడ్ కలిగి దేవంగా అవతరించనుంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేశాం. దానిని శాశ్వతంగా పాతిపెట్టాం. రాజ్యాంగాన్ని గురించి మాట్లాడేవారే ఎక్కువగా అవమానిస్తున్నారు" అని అన్నారు.

# బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంట్లో విలువైన పత్రాల చోరీ..

### - కుట్ర కోణాన్ని శోధించాలని డీజీపీకి రిక్వెస్ట్..!

**తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 31:**బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంట్లో చోరీ జరిగింది. ఆయన స్వస్థలం సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని ఇంట్లో చోరీ జరిగిందని సోషల్ మీడియా వేదికగా తెలిపింది. కోసిని గ్రామంలోని తన ఇంట్లో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు విలువైన పత్రాలను అపహరించారన్నారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తెలంగాణలో దోపిడీ దొంగల పాలన నడుస్తుందని.. ఇది ముమ్మాటికి నిజమని తెలిపారు. కాగజ్‌నగర్



కోసిని గ్రామంలోని స్వగృహంలో దొంగలు పడ్డారని.. కొన్ని విలువైన డాక్యుమెంట్లు దొచుకోని పోయారన్నారు.ఇందులో ఉన్న కుట్ర కోణాన్ని కూడా శోధించాల్సిందిగా డీజీపీని కోరుతున్నట్లుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. అయితే, ఆర్ఎస్ ప్రవీణ్ ఎన్నికల సమయంలో ఆ నివాసాన్ని కొనుగోలు చేశారు. ఇక్కడ పర్యటించిన సమయంలో ఇక్కడే నివాసం ఉంటారు. అయితే, బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగులగొట్టి విలువైన పత్రాలు ఎత్తుకువెళ్లారు. సంఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బలగాల ఉపసంహరణ తర్వాత చర్యలపై దృష్టి: రాజ్‌నాథ్‌సింగ్



**తొలి అక్షరం/ఢిల్లీ:అక్టోబర్ 31:** సరిహద్దుల వద్ద కేవలం బలగాల ఉపసంహరణకే పరిమితం కాకుండా.. భారత్ మరింత పురోగతి సాధించాలని కోరుకుంటోందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.దీనికి కొంత సమయం పట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో నిర్వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమంలో రిమోట్ విధానంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ "భారత్-చైనా సరిహద్దుల్లో కొన్నిచోట్ల వివాదాల పరిష్కారానికి దౌత్య, సైనిక అధికారుల స్థాయిలో చర్చలు జరిగాయి. ఫలితంగా పరస్పర భద్రతపై ఓ సమగ్ర అవగాహన వచ్చింది. సరిహద్దుల్లో బలగాలను వెనక్కి పిలిపించే కార్యక్రమం దాదాపు పూర్తయింది. ఇక వీటి తర్వాత ఏం చేయాలన్న దానిపై ఇప్పుడు దృష్టిసారించాము. మేము మరికొంత కాలం వేచిఉండాల్సి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు.కేంద్ర మంత్రి వాస్తవానికి తవాంగ్‌కు ప్రయాణించాల్సిఉన్నా.. అక్కడ వాతావరణం సరిగా లేకపోవడంతో అస్సాంలోనే ఆగిపోయారు. అక్కడి ఆర్మీ ప్రధాన కార్యాలయం నుంచి తవాంగ్‌లో ఏర్పాటుచేసిన పటేల్ విగ్రహం, మ్యూజియంను ప్రారంభించారు. 560 సంస్థానాలను భారత్‌లో విలీనం చేయడానికి పటేల్ కృషిని ఆయన గుర్తు చేసుకొన్నారు.ఇక తవాంగ్‌ను భారత్‌లో విలీనం చేయడానికి కృషి చేసిన మేజర్ బాబ్ ఖాతింగ్ సేవలను రక్షణ మంత్రి కొనియాడారు. ఈశాన్య ప్రాంతంలో అవసరమైన రక్షణ విధానాల తయారీలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. సశస్త్ర సీమాబల్, నాగాలాండ్ ఆర్మ్‌డు పోలీస్ ఏర్పాట్లలో ఆయన కృషిని అభినందించారు.**మిఠాయిలు పంచుకొన్న భారత్-చైనా బలగాలు** దీపావళి సందర్భంగా భారత్-చైనా బలగాలు వాస్తవాధీన రేఖ వెంట పలుచోట్ల మిఠాయిలు పంచుకొన్నాయి. ముఖ్యంగా దెప్సాంగ్, దెమ్‌చోక్ వద్ద బలగాల ఉపసంహరణ ముగిసిన తర్వాత ఇరుదేశాల సంబంధాలు కొంత మెరుగయ్యాయి. ప్రస్తుతం ఎల్ఏసీ వద్ద ఒప్పందం అమలు వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతోంది. భవిష్యత్తులో కూడా చర్చలు కొనసాగుతాయని సైనిక వర్గాలు వెల్లడించాయి.

## అమిత్‌షాపై కెనడా ఆరోపణలు ఆందోళనకరం: అమెరికా



**తొలి అక్షరం/కెనడా,అక్టోబర్ 31:** కెనడాలో ఖలిస్థానీలపై దాడుల వెనక భారత హోంశాఖ మంత్రి అమిత్‌షా పాత్ర ఉందంటూ ట్రూడో సర్కారు చేసిన ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని అమెరికా పేర్కొంది.ఈ విషయంపై తాము ఒటావోతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మాథ్యూమిల్లర్ బుధవారం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. "కెనడా ప్రభుత్వం చేసిన ఆరోపణలు ఆందోళనకరంగా ఉన్నాయి. వీటిపై ఆ దేశ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు.ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు దర్యాప్తు విషయాలను తామే కావాలని అమెరికాలోని వాషింగ్టన్ పోస్టుకు లీక్ చేసినట్లు కెనడా ఎన్ఎస్ఏ నటాలియా డ్రౌయిన్ నిన్న అంగీకరించిన విషయం తెలిసిందే. ఈమేరకు పార్లమెంట్ ప్యానెల్ ముందు ఆమె వాంగ్మూలం ఇచ్చారు. ఈ దౌత్య వివాదంపై అమెరికన్ మీడియాలో కెనడా వాదనను వినిపిస్తానని డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్ మోరిసన్ తనకు చెప్పడంతోనే ఒప్పుకున్నట్లు తెలిపారు. తమ కమ్యూనికేషన్ వ్యూహం మొత్తాన్ని ట్రూడో ఆఫీస్ పర్యవేక్షిస్తోందని వెల్లడించారు.మరో వైపు మోరిసన్ ఆ దేశ పార్లమెంట్ ప్యానెల్ ముందు వాంగ్మూలం ఇస్తూ.. అమిత్‌షా పేరును తానే వాషింగ్టన్ పోస్టుకు వెల్లడించానన్నారు. సిక్కు వేర్పాటువాదులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని, వారిపై హింసాత్మక చర్యలు తీసుకోవాలని భారత హోం మంత్రి అమిత్‌షా ఆదేశాలు జారీ చేసినట్లు మోరిసన్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ విషయాన్నే సదరు పత్రికా విలేకరికి కూడా వెల్లడించామన్నారు.కెనడాలో నివాసం ఉంటున్న ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్‌ను గతేడాది బ్రిటిష్ కొలంబియాలో కొందరు కాల్చి చంపారు. దీనిలో భారత ఏజెంట్ల పాత్ర ఉందని కెనడా ప్రధాని ట్రూడో బహిరంగ ఆరోపణలు చేశారు. కానీ, ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను బహిర్గతం చేయలేదు. ఆయన ఇటీవల పార్లమెంటరీ ప్యానెల్ ఎదుట మాట్లాడుతూ..భారత్‌పై ఆరోపణలు చేసే నాటికి తన వద్ద ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

● సందర్భంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై పిల్లల రాజు



**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 31:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దంతాలపల్లి అంబేద్కర్ సెంటర్లో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిన స్థానిక ఎస్సై పిల్లల రాజు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి వేడుకల్లో పాల్గొన్న కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్...



**తొలి అక్షరం/కురవి,అక్టోబర్ 31:** అనాథపిల్లలకు స్వీట్లు, బట్టలు, బాణసంచా, పండ్లు, ఇతర సామాగ్రి అందజేత...ఈ.. కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి-మురళీకృష్ణ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వరి కోత మిషన్‌ని ప్రారంభించిన రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దేవుని తండా గ్రామానికి చెందిన గుగులోత్ లకుపతి నూతనంగా కొనుగోలు చేసిన వరి కోత మిషన్ ప్రారంభించిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దీక్షకుంట కాంగ్రెస్ నాయకులు పులి నవీన్,రాంబాబు, దేవుని తండ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

**తొలి అక్షరం/బెల్లంపల్లి:అక్టోబర్ 31 :** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామిని పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండగను పురస్కరించుకొని ఎమ్మెల్యేకు మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, బెల్లంపల్లి ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు, చెడుపై మంచి గెలిచినట్లు చీకట్లను పారద్రోలి వెలుగును నింపే గొప్ప పండుగ దీపావళి అని తెలిపారు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆనందాల మధ్య పండగ జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, బండి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు మల్లయ్య, నాయకులు రమేశ్, గట్టయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/కురవి, అక్టోబర్ 31:** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి దేవస్థానంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం నిర్వహించారు. ఈరోజు హైదరాబాద్ లో ఉన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు వీడియో కాల్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు, స్థానికులు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు నరహరి గౌడ్, గుండెబోయిన సూరయ్య, గుగులోత్ నెహ్రూనాయక్, బాదె నాగన్న, బోడ శ్రీను, కల్లెపు శ్రీనివాస్, జీవన్, భద్రునాయక్, కిషన్, వినోద్, సతీష్, ప్రశాంత్, కిషోర్, నర్సయ్య, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరికుంట్ల సత్యనారాయణ, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో దొమ్మటి అనిల్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుంచి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడటం జరిగింది. ఇది గమనించిన తోటి గీత కార్మికులు దొమ్మటి పురుషోత్తం గౌడ్, దండి శ్రీనివాస్ గౌడ్ లు అనిల్ గౌడ్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే గాయపడిన అనిల్ గౌడ్ ను చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆసుపత్రి లో చికిత్స పందుతున్న అనిల్ గౌడ్ ను గురువారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ అనిల్ గౌడ్ గాయపడిన వివరాలను సంబంధిత బీసీ కార్పొరేషన్, ఆబకారి శాఖకు పంపడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం గీత కార్మికులను పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్తగా మోకులు పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే తాటి చెట్ల పై నుండి పడి గాయపడిన గీత కార్మికులకు హాస్పిటల్ ఖర్చుల కోసం 25 వేల రూపాయలు, చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలకు 10 లక్షలు, 50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలనెలా 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు గుర్రం ప్రభాకర్ గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు రామప్ప కళాశాల విద్యార్థుల ఎంపిక







**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా హన్మకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 68వ ఎస్ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్)ఉమ్మడి జిల్లా స్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో రామప్ప జూనియర్ కాలేజ్ లో మొదటి సంవత్సరం విద్యార్థిని సాయిదీక్షిత,విద్యార్థులు జశ్వంత్, రాకేష్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి నవంబర్ 1 వ తేదీన హైదరాబాద్ జిల్లా సరూర్ నగర్ లో నిర్వహిస్తున్న 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ చాంపియన్ షిప్ అండర్19 బాల బాలికల విభాగంలో ఎంపిక కావడం జరిగిందని కళాశాల డైరెక్టర్ ఐలి కర్ణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కర్నాకర్ మాట్లాడుతూ తమ కళాశాల విధ్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని, చదువుతో పాటు క్రీడలకు కూడా సమానమైన ప్రోత్సహిస్తామని,విధ్యార్థులు క్రీడల్లో ఇంతగా రాణిస్తున్నందుకు కారణమైన రామప్ప ఫిజికల్ కోచ్ కమల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో భాగంగా కళాశాల కో ఆర్డినేటర్ వినోద్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, జోనల్ మేనేజర్ పూర్ణచందర్, అడ్మిన్ ఆఫీసర్ సతీష్ కుమార్,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలో ఇందిరాగాంధీ సెంటర్ భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 40వ, వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి హాజరై ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరిబ్ హటావో అంటూ దేశంలో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన శ్రీమతి ఇందిరా గాంధీ పరిపాలన కాలంలో బ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణలు,పరిశ్రమల జాతీయకరణ వంటి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన ఘనత తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి, రాచకొండ రఘు,ఏ జి పి బండి శివకుమార్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ,కొల్లి సుబ్బారెడ్డి,లావుడ్య తిరుమల్ చౌహాన్,గుంటుపల్లి ప్రభాకర్ రావు,ముద్దరబోయిన శ్రీకాంత్ సంగని వెంకన్న,వడ్డే సంతోష్,వనం అన్వేష్, బోడ శ్రీకాంత్,ఈదునూరి ప్రభాకర్, వడ్డే సాంబయ్య,మహ్మద్ అఫ్జల్,పాషా,అశోక్,శ్రావణ్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ , కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రానికి చెందిన గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి , మాతృమూర్తి దొనికెన సత్తెమ్మ , ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా గొల్లపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన. నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, మరియు నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, సంగని సూరయ్య, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, జాటోత్ రమేష్ నాయక్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సూరం రాజిరెడ్డి, తోట సాంబయ్య, ఈదునూరి వెంకటేశ్వర్లు, దేవనబోయిన వీరభద్రయ్య, ఈదునూరి శ్రీనాథ్, మాతంగి రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ద

## ఇందిర గాంధీ సేవలు మరువ లేనివి: జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మా రెడ్డి..

● కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు..



**తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 31:** దేశ ప్రధాని గా ఇందిరా గాంధీ సేవలు మరువలేనివని జిల్లా ప్రధానకార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి కొనియాడారు. గురువారం మండల కేంద్రములోకాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జరిగిన ఇందిర గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ పెద ప్రజల అభ్యున్నతి కోసం,అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఇందిరకే దక్కిందని,రాష్ట్రంలో ఇందిర గాంధీపేర పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం అభినందనీయమన్నారు.దేశ ప్రధానిగా మొదటి మహిళ ప్రాణాలు కోల్పోయిన కుటుంబం "గాంధీ కుటుంబం" అని వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే ఘనమైన నివాళిఅని అన్నారు. తొలుత కాంగ్రెస్ నేతలు ఇందిర గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ ,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు పేరుమాండ్ల గుట్టయ్య గౌడ్,గంగిడి ఎల్లా రెడ్డి,దాసరి ప్రకాశ్ గారు, రాస వెంకట్ రెడ్డి ఏ ఎం సి డైరెక్టర్ గుగులోత్ భాస్కర్ నాయక్, హెల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు గుగులోత్ దేవేందర్ నాయక్ ,శ్రీరంగం శ్రీనివాస్, గుగులోత్ రాము,యువ నాయకులు మాదరి ప్రశాంత్ గడ్డమీది వేణు వెంకన్న నాయక్, వీరన్న నాయక్, రాజన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలు



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 31:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని, గాంధీ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న:: శ్రీమతి ఇందిరా గాంధీ గారి 40వ వర్ధంతి సందర్భంగా, మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వలి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఆయన మాట్లాడుతూ గరీబి హటావో అంటూ పేద బడుగు బలహీన వర్గాలకు ఆశా కిరణముగా నేటికీ వారి హృదయంలో కొలువై ఉన్న ఇందిరమ్మని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, లిగుగులోతు దసురు నాయక్ పాల్గొని శ్రీమతి ఇందిరా గాంధీ మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ దేశానికి ఈ దేశ ప్రజలకు ఎన్నో మార్గదర్శకాలు చూపిస్తూ ఈ దేశానికి ఎన్నో సేవలు చేశారు అంటూ ఆయన మాట్లాడరు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి, చిదురాల వసంతరావు ,మండల నాయకులు జిల్లా నాయకులు మార్కెట్ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్ ఎస్ యు ఐ నాయకులు యువకులు తదితరులు , పాల్గొని వారి చిత్రపటాకులకు ఘనంగా నివాళులు అర్పించారు.

# లింగమంతుల స్వామి గుడికి... దర్గాకి మధ్యన పొంచి ఉన్న బారి ప్రమాదం

**• ప్రాణాలు తీస్తామంటున్న రోడ్లు**




**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 31:** స్థానికులు, వాహనాలలోని ప్రయాణికులు చెప్పిన వివరాల ప్రకారం. కేసముద్రం మండల కేంద్రం విలేజ్ కేసముద్రం నుండి వరంగల్, తొర్రూరు వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మార్గం విలేజ్ కేసముద్రం మీదుగా వెళ్తుంది. విలేజ్ కేసముద్రం హజ్రత్ జాన్ అమీరోద్దీన్ బాబా (రాహ్) దర్గా నుండి మూలమలుపు తిరుగుతుండగా లింగమంతుల స్వామి గుడి కలదు. గుడి నుండి మరో మూలమలుపు కోరుకొండ పల్లి క్రాస్ రోడ్ వరకు. ఇది తొర్రూర్ కు మరియు వరంగల్ కు పోయే రహదారి. దర్గా నుండి లింగమంతుల స్వామి గుడి వరకు ప్రమాదకరమైనటువంటి రెండు టర్నింగ్ లు ఉన్నాయి.గతంలో మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. చెరువు కట్ట మత్తడి పోసే వరద నీరు బయటకు పోవడానికి ఇక్కడ గతంలో మోరి నిర్మించారు. పురాతనమైనటి మోరిని ఆనుకుని సిమెంట్ పైపులతో మరో మోరి నిర్మాణం చేసినారు. అతి భారీ లోడులతో నడుస్తున్నటువంటి వాహనాలతో రోడ్డు దంసమై కుంగి రోడ్డుకు మధ్య భాగంలో గుంతగా మారింది. రాత్రి సమయంలో నడిచే వాహనాలకు అతి భారీ ప్రమాదం జరిగి ప్రాణాలు కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే పలు వాహనాలు బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు డ్రైవర్లు భయపడుతూ వెళ్తున్నారు. రోడ్డుపై ఏర్పడినటువంటి గుంత మూలమలుపు తిరిగి వస్తున్న వాహనాలకు అతి దగ్గరగా వచ్చేవరకు కనబడం లేదు. ప్రమాదాన్ని గ్రహించిన డ్రైవర్ వేగాన్ని కంట్రోల్ చేయడానికి బ్రేక్ తొక్కితే వెనక వచ్చే వాహనం డీ కొట్టే ప్రమాదం ఉంది. ఇది ఏర్పడి మూడు రోజులైనా ఇప్పటివరకు మోక్షం లేదు. ప్రజల ప్రాణాలకు భద్రత కోసం వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి భారీ ప్రమాదం జరగ కముందే మరమ్మతులు చేయాలని ఈ రోడ్డు వెంట వెళ్లే ప్రతి ఒక్కరు అధికారులను కూర్చున్నారు.

# తిరుమలాయపాలెం మండలం చేరుకున్న మాలల మహా పాదయాత్ర....

**• యూనిటీ ఆఫ్ నీళ్ళుమాల మండల అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాల మహానాడు మండల అధ్యక్షులు పప్పుల ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాదయాత్ర**





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 31:** భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు కొనసాగుతున్న మాలల మహా పాదయాత్ర గురువారం ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం చేరుకొంది. యూనిటీ ఆఫ్ మాల మండల అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ ఆధ్వరఆధ్వర జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు పిల్లి సుధాకర్ కు రామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ పూలమాలలు వేసి సత్కరించి ఈ పాదయాత్రను ప్రారంభించారు. మండల కేంద్రంలో ఊరు చివర ఉన్న వెంచర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు చేరుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. యూనిటీ ఆఫ్ మాల పాలేరు ఇంచార్జ్ కమటం లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముందుగా ఈ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోప్పుల అశోక్ మాట్లాడుతూ.. మాలలకు జరుగుతున్న అన్యాయంపై మహా పాదయాత్ర చేపట్టిన పిల్లి సుధాకర్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ ఈ ఉద్యమాన్ని ప్రతి ఒక్క మాల సోదరులు ముందుకొచ్చి సుధాకర్ కు మద్దతు ఇవ్వాలని, అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ వెనక్కు తీసుకోవాలని వారన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు గుజ్జ రామకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ విధానంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వలు చేపడుతున్న విధానాలు మార్చుకోవాలని, దళితులకు రాజ్యాధికారం లేకుండా చేస్తున్నారని అన్నారు. పప్పుల శ్రీను మాట్లాడుతూ.. వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి నిర్ణయాలు మార్చుకోవాలని, అప్పటివరకు మా పోరాటం ఆగదని, రానున్న రోజుల్లో మాలల సత్తా చూపిస్తామని వారన్నారు. చివరగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక పావుగా మారి , అన్నదమ్ముల ఉన్న మాల మాదిగలను విచ్చిన్నం చేసే కుట్రలో భాగంగానే ఈ వర్గీకరణ జరిగిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం ఈ మాలల మహాపాదయాత్ర చేపట్టామని తెలిపారు.వర్గీకరణ అమలులో ఎక్కువగా నష్టపోయేది మాలలే అని,ఈ వర్గీకరణ అమలుకు మరి ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునర్ పరిశీలించాలని కోరారు.అక్టోబర్ 25 నా భద్రాచలంలో ప్రారంభమైన పాదయాత్ర మొత్తం 16 జిల్లాలు 35నియోజవర్గాలు లో 1000 కిలోమీటర్లు 38 రోజులు కొనసాగుతున్న పాదయాత్ర, డిసెంబర్ 1తో హైదరాబాదులో ముగియనున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు పప్పుల ప్రసాద్, యూనిటి ఆఫ్ మాల కార్యదర్శి ధరమ ల్ల ఉపేందర్, సందు రాజు ఉండేటి ప్రకాశం గుంతేటి వెంకటేశ్వర్లు నూక తొట్టి సాల్మన్ రాజ్ ఉండేటి ధర్మరాజు ఉబ్బని కార్తీక్ పదముత్తు కిరణ్ తూమాటి హాజరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల స్కూల్ లో దీపావళి పండుగ ఘనంగా వేడుకలు

**• ముఖ్య అతిథిగా ఏకశిల విద్య సంస్థల అధినేత డాక్టర్ తిరుపతిరెడ్డి**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) అక్టోబర్31:** చిన్నారులుకు పెద్దలుకు చాలా ఇష్టమైన పండుగ దీపావళి పండుగ అని ఈ సందర్భంగా ఏకశిల విద్య సంస్థల అధినేత డాక్టర్ తిరుపతిరెడ్డి అన్నారు. అయినవోలు మండలం ఖమ్మం హైవే లోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్ నందు గురువారం దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకశిల విద్య సంస్థల అధినేత డాక్టర్ తిరుపతిరెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ.. అమావాస్య చీకట్లను తరిమికొట్టే వెలుగులు జీవితలలో ప్రవేశించాలని శ్రీ కేదారీశ్వరునకు భక్తి శ్రద్ధలతో వ్రతమాచరించే గొప్ప పండుగని నరకూడనే రాక్షసుడిని శ్రీ కృష్ణుడు సంచారించిన తిరును విద్యార్థులకు వివరించి ఇది కుల మతాలకి ఆతీతంగా సహృదయంతో జరుపుకునే పండుగని ప్రకృతిని కాలుష్యం కాకుండా కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని సోదరబావంతో అందరూ కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని ప్రబోధించి అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఏకశీల స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి బాబా మాట్లాడుతూ.. సుమారు రెండు వేల మంది విద్యార్థి చేత కాలుష్యాన్ని కారణమయ్యే బాణసంచా కాల్చమని మట్టి దీవ్వేలు వెలిగించి పర్యావరణ సమతుల్యతని కాపాడుతామని శాస్త్రీయ పద్ధతుల్ని పాటిస్తామని ప్రమాణం చేయించారు పాఠశాల విద్యార్థులు భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే సంప్రదాయ దుస్తులతో వెలిగించిన మట్టి దీవ్వేలు చేతబూని పాటలు నృత్యల తో సంస్కృతిక సంబరాల సందడి చేశారు అనంతరం అందరికీ స్వీట్ పంచి పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కునూరు రవి కిరణ్, స్టాఫ్ ఈస్ చార్జీలు, ఉపాధ్యాయులు, అరుణ్ కుమార్, కే రాజు, రాకేష్, నరసయ్య, అనిత, శ్రావ్య, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మంథని మహాలక్ష్మి ఆలయంలో వైభవంగా ధనలక్ష్మి పూజ



**తొలి అక్షరం/మంథని:అక్టోబర్ 31 :** దీపావళి పండుగను పురస్కరించుకొని మంథనిలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేదోక్తంగా శ్రీ ధనలక్ష్మి పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు.ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి ధనలక్ష్మి పూజ ను నిర్వహించారు. పూజలో పేర్లు నమోదు చేసుకొని పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో ఆశీర్వచనం తోపాటు అమ్మవారి ప్రసాదాలను వితరణ చేశారు. అంతముందు ఆలయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీకి ఘనంగా నివాళులు....




**తొలి అక్షరం/కమాన్ పూర్ : అక్టోబర్ 31:** మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబం వారిదని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖని ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఇందిరా గాంది వర్ధంతి...



**తొలి అక్షరం/గోదావరిఖని: అక్టోబర్ 31 :** మాజీ ప్రధాని ఐరన్ లేడీ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాలు మేరకు ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీనగర్ లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహంనికి టీపీసీసీ కార్యదర్శి కాల్వ లింగస్వామి ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, అలాగే వారు దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని, యువత వారి ఆశయ బాటలో కొనసాగాలని ఆయన మాట్లాడడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్స్ ముస్తఫా బాల రాజ్ కుమార్, పెండ్యాల మహేష్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు యాదవ్, దూళికట్ట సతీష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన



**తొలి అక్షరం/మంచిర్యాల:అక్టోబర్ 31 :** మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిని సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంబంధిత అధికారులు, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఇందారం విమలా బాయ్ ఆకస్మిక మృతి బాధాకరం

**● మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్31:** ఇందారం విమలా బాయ్ ఆకస్మిక మృతి బాధాకరం అనిమీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ....ఇందారం విమలా బాయ్ దివంగత డాక్టర్ ఇందారం కిషన్ రావు సతీమణి(82 సంవత్సరాలు)గురువారం ఉదయం సుమారు 7గంటలకు స్వర్గవాసులైనారనే వార్తా జీర్ణించుకోలేనిదైనా వాస్తవము విచారకరం పీవీ రావు అన్నారు.మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ వారి జన్మస్థలం అని అన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయములో బి.ఏ తెలుగు,కాకతీయ విశ్వవిద్యాలయములో (గోల్డ్ మెడల్) గ్రహీత. మునిమాణిక్యం నరసింహ రావు వాగ్మయ జీవిత విశేష సూచిక పై ఎంఫిల్ కాకతీయ యూనివర్సిటీ లో ఆచార్య రామకోటి శాస్త్రి ఆధ్వర్యములో పట్టా స్వీకరించారని పేర్కొన్నారు.తెలుగు ఉపన్యాసకురాలిగా,వరంగల్ సికెఎం లాల్ బహదూర్, యూనివర్సిటీ ఆర్ట్స్,సైన్స్ కళాశాలలో పని చేశారని అన్నారు.అవధానాల్లో పృచ్ఛకురాలిగా రేడియో ప్రసంగాలు వారి సాహితీ రంగంలో ప్రశంసలు అందుకున్నారని కొనియాడారు.కళ రంగంపట్ల వారి అభిమానం అభినందనీయం అని పీవీ రావు అన్నారు. వారు 20 వ తేదీన మీరా సంగీత మండలి నిర్వహించిన కార్యక్రమములో దాదాపు ఎనిమిది గంటలు వీక్షించిన ఘటన, వారికి సంగీతం, సాహిత్వం, నాటకం, నృత్యం పట్ల ఉన్న అభిమానాన్ని కళాకారులందరికి గుర్తుచేసిందని తెలిపారు. వారి ప్రేరణ అష్టావధాని ఇందారం కిషన్ రావు అని తనకు పలు మార్లు తెలిపారని మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా తెలిపారు. వారి ఆకస్మిక మృతి పట్ల మీరా సంగీత మండలి దిగ్ర్భాంతి వ్యక్త పరిచిందని కళామతల్లికి తీరని లోటు,వారి ఆత్మకు శాంతి చేకూరాలని సద్గతి ప్రాప్తి జరగాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మీరా తరపున అధ్యక్షులు, సెక్రటరీ, కోశాధికారి,కార్యవర్గ సభ్యులు నివాళులు అర్పించారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు చేసిన ట్రాన్స్ ఉమెన్ గౌరీ



**తొలి అక్షరం/భూపాలపల్లి జిల్లా:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా: భూపాలపల్లి మండల కేంద్రంలోని సి ఆర్ నగర్ ఇండ్ల పక్కన చిన్న పూరి గుడిసెలో నివసిస్తున్న పొనగంటి భాగ్య (55) ఆమెకు ఉండడానికి ఇల్లు లేక తినడానికి తిండి లేక అలాగే ఆమెను చూసుకోవడానికి ఎవరూ కూడా లేకపోవడంతో గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆమె నిన్న రాత్రి చనిపోవడం జరిగింది. అక్కడ అందుబాటులో ఉన్న యువత కొందరు ఆమె నిరుపేద పరిస్థితిని . తెలియజేయడంతో వెంటనే స్పందించిన గౌరీ గారు మరి కొంత మంది యూత్ సభ్యులతో వారి ఇంటికి వెళ్లి ఆమె పార్తివదేహానికి నమస్కరించి ఆ అనాథ శవానికి తన సొంత ఖర్చులతో అంతక్రియలు జరిపించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి గౌరీ మరియు అక్కడ ఉన్న తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పలుచోట్ల ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు....

**● పాకిస్తాన్ అరాచకాలపై ఉక్కు పాదం మోపిన వీర వనిత ఇందిరాగాంధీ: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ● ప్రతిపక్ష నేత చేత అపర ఖాళీగా కీర్తించబడిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ: సుడా చైర్మన్**

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, అక్టోబర్ 31:** మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీని నేటికీ ఈ దేశ ప్రజలు గుర్తుంచుకున్నారంటే అది ఈ దేశానికి వారు చేసిన సేవకు నిదర్శనం. అను పరీక్షలు నిర్వహించి దేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత వారిది. 1971లో పాకిస్తాన్ చేసిన అరాచకాలను సహించలేక వీర వనితగా పోరాడి నాటి ప్రతిపక్ష నేత అటల్ బిహారీ వాజ్పేయి చేత అపర ఖాళీగా కీర్తించబడిన గొప్ప చరిత్ర ఇందిరా గాంధీది. గరీబి హటావో నినాదంతో ఈ దేశంలో పేదరిక నిర్మూలన కోసం ఎన్నో ప్రణాళికలకు రూపకల్పన చేసి, నిరంతరం శ్రమించిన ఉక్కు మహిళ. వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం చిన్న, మధ్య తరహ రుణాలను రైతులకు అందజేయాలని సంకల్పించి రైతు పక్షపాతిగా పేరు గడించిన ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు వారిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. నాయకులు వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, బానోతు శ్రవణ్ నాయక్, కొరివిఅరుణ్ కుమార్, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్ నేర్పిన గురువుకి మొనాలిసా ఆర్ట్ చిత్రం గీసి బహుకరించిన మొదటి శిష్యుడు ప్రభాకర్ (ప్రభు)...



**తొలి అక్షరం/జమ్మికుంట, అక్టోబర్ 31 :** నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలు (1990) నుండి (1995) వరకు ఆర్ట్ టీచర్ తాండ్ర అశోక్ మొదటి శిష్యుడు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) తన ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు మేడిపల్లి గురుకుల విద్యాలయంలో పదవ తరగతి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించారు. ఆ సమయంలో తనకు ఆర్ట్ పై మక్కువ ఉండటంతో తన గురువైన తాండ్ర అశోక్ గ్రహించి డ్రాయింగ్ లో ఉన్న మెలకువలను నేర్పించి అద్భుత చిత్రకారునిగా ఈ సమాజానికి అందజేసి, వేలాది ఆర్ట్ పెయింటింగ్ లను వేసే నైపుణ్యాన్ని సాధించి పెట్టిన తన మొదటి గురువు తాండ్ర అశోక్ పదవి విరమణ మహోత్సవం బుధవారం మానకొండూరు మండలం దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం (ప్రతిభ పాఠశాల) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్ టీచర్ తాండ్ర అశోక్ ను శాలువాతో సత్కరించి ప్రపంచంలో అత్యంత ఖరీదైన లియోనార్డ్ డావెన్సీ అనే చిత్రకారుడు గీసిన మోనాలిసా చిత్రాన్ని తన కుంచతో అందంగా గీసి బహుకరించి, గురువుకు శాష్టాంగ నమస్కారం చేశారు.పదవి విరమణ మహోత్సవంలో తాండ్ర అశోక్ మొదటి శిష్యుడు అంబాల ప్రభాకర్ (ప్రభు)మాట్లాడుతూ తను చిన్నతనంలో ఆర్ట్ పట్ల మక్కువ ఉండడంతో గ్రహించినటువంటి మాస్టర్ మరింత మెలకువలతో అద్భుతమైన చిత్రాలను వేయడానికి రూపకల్పన చేశారని అన్నారు, అదే విధంగా ఆర్ట్ టీచర్ చిత్రలేఖనం లోనే కాకుండా డాన్స్, సంగీత వాయిద్యాలలో అత్యంత నైపుణ్యత కలవాలనిఆయన మాకు రోల్ మోడల్ అని అభివర్ణించారు. తన శేష జీవితంలో భార్య పిల్లలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా జీవించాలని కోరారు.మానకొండూర్ సాంఘిక సంక్షేమ గురు కుల విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపల్ జగన్నాథం, మాజీ రిటైర్డ్ ప్రిన్సిపల్స్ నరసింహారెడ్డి దేవయ్య హ రిప్రసాద్, క్రాఫ్ట్ టీచర్స్ నరసింహ చారి, లైబ్రేరియన్ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ శేఖర్, ఫిజి కల్ఎడ్యుకేషన్ టీచర్ శివకుమార్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు ఉచితంగా చీరల పంపిణీ...



**తొలి అక్షరం/మహబూబాబాద్:** దివాళి సందర్భంగా వాసవి సేవా ట్రస్ట్ చీరలు, మిఠాయిలు పంపిణీ కార్యక్రమం . చేయడం జరిగినది వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, సోమా శ్రీనివాస్, గుడ్ల కామేశ్వరరావు, జంగాల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# వైరాగ్యంకు సాహితీ సేవా రత్న పురస్కారం...

**● వైరాగ్యంను సన్మానించిన మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ**

**● వైరాగ్యంకు మరో పురస్కారం..**

**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 31:** ఆదికవి, కవికోకిల మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్లో మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ వారు అక్టోబర్ 30, బుధవారం రోజు సాయంత్రం నిర్వహించిన వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన కవి, రచయిత, విమర్శకులు అర్ధశతాధిక పుస్తకాల సంకలన కర్త వైరాగ్యం ప్రభాకర్ ను సాహితీ సేవా రత్న బిరుదునందించి, అభినందన ప్రశంసా జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. కవిగా, రచయితగా పలు ప్రక్రియల్లో పన్నెండు పుస్తకాలు ప్రచురించి, (50) కి పైగా కవితా,కథా, వ్యాస సంకలనాలు తన సంపాదకత్వంలో వెలువరించి, సాహిత్య రంగంలో ఎంతోమంది కవులను ప్రోత్సహిస్తూ చేస్తున్న సాహిత్య సేవను గుర్తించి ఈ అవార్డును అందించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ,రిటైర్డ్ డైరెక్టర్ గనులు భూగర్భ శాఖ వి.డి.రాజగోపాల్ తెలిపారు.అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్,కళారత్న బిక్కి కృష్ణ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్న వైరాగ్యం ప్రభాకర్ ను కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, కవులు, సాహితీవేత్తలు అభినందించారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించిన డిఎం పద్మావతి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) అక్టోబర్31:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో గ్యారేజీ ఆవరణలో స్వతంత్ర సమరయోధుడు వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి డిపో మేనేజర్ పద్మావతి పూలమాల సమర్పించారు . డిపోలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఇబ్బంది కండక్టర్లు డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా డి ఎం ప్రసంగిస్తూ దేశమంటే మట్టి కాదు, దేశమంటే మనుషులు అని చెప్పిన స్వతంత్ర సమరయోధుడు వల్లభాయ్ పటేల్ అని వారి అడుగుజాడల్లో మనందరం నడుచుకోవాలని కోరారు. నవంబర్ 1 నుండి తొర్రూరు డిపోలో జరిగే గ్రాండ్ స్పాజ్ హెల్త్ చాలెంజ్ లో ఉద్యోగస్తుల భార్యలు, భర్తల ఆరోగ్య పరిస్థితి ని డిపోలో చెక్ చేయించుకోవా లని న్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ రజిత, ఏ ఎమ్ ఎఫ్ సమద్, ఎం సి సోమా, ఎల్ హెచ్ గోపాలరెడ్డి,డ్రైవర్లు సూపర్వైజర్లు,మెకానిక్ లు,శ్రామికులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా దీపావళి పండుగ జరుపుకున్న ప్రజలు..



**తొలి అక్షరం/బయ్యారం, అక్టోబర్ 31 :** మండల వ్యాప్తంగా ప్రజలు దీపావళి పండుగను పురస్కరించుకొని వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చతుర్థి అనంతరం అమావాస్య ప్రారంభం కావడంతో ధనలక్ష్మి వ్రతాలు, నోములు మహిళలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయం, శ్రీ భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి దేవస్థానం, తో పాటు కోటగడ్డ , గంధంపల్లి, కొత్తగూడెం మరియు ఇతర గ్రామాల్లో ఉన్న ముఖ్య ఆలయాలలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయం లో ఆకాశదీప ధ్వజారోహణ చేశారు. శివాలయంలో మల్లికార్జునునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం కాలంలో వివిధ ఆలయాలతో పాటు ప్రతి గడప ముందు మహిళలు మంగళ ద్వీపాలు వెలిగించి ధనలక్ష్మి మరియు కార్తీకమాస మాస ఆరంభ సూచకగా దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు నోములు వ్రతాలు ప్రత్యేక పూజలు శ్రీ శ్రీ శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయంలోనిత్యం పూజలు జరుగుతాయని ఆలయాల పూజారి మరియు ఆలయ కమిటీ తెలిపింది.

# యూట్యూబ్ న్యూస్ చానల్స్, ఈ-పేపర్స్ విలేకరులు ఐక్యంగా ఉండాలి...

**● విజయ్ కుమార్ నారమళ్ళ (ADJF) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**తొలి అక్షరం/మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 31:** తెలంగాణ రాష్ట్రంలోని సమస్యల్ని, ప్రజా నాయకుల అధికారుల అవినీతిని, ఎప్పటికప్పుడు వేగంగా ప్రజలకు తెలియజేసేది, యూట్యూబ్ న్యూస్ చానల్స్ మరియు ఈ పేపర్స్ అని విజయ్ కుమార్ నారమళ్ళ ఏ డి జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారు, , పెద్ద చానల్స్, పేపర్స్, చిన్న చానల్స్, పేపర్స్ అని కొందరు, విలేకరుల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిని ప్రెస్ క్లబ్ లోకి రానివ్వట్లేదని,, రాష్ట్రంలోని ప్రెస్ క్లబ్స్ లోనికి అందరికీ అనుమతి ఇవ్వాలని, అక్రిడేషన్ సాకుతో, విలేకరులని ఇబ్బంది పెట్టద్దని, అక్రిడేషన్ తో సంబంధం లేకుండా, పేపర్, ఛానల్ యజమానులు ఇచ్చిన ఐడి కార్డ్ ఆధారంగా విలేకరులని గుర్తించాలి తప్ప, అక్రిడేషన్ తో పనిలేదని విజయ్ అన్నారు, ఎలాంటి పత్రికైనా ప్రచురించేది, ప్రసారం చేసేది ప్రజా సమస్యలే అని, నిజం చెప్పాలంటే పెద్ద పెద్ద సమస్యలు, ప్రజా నాయకుల అవినీతిని బయటపెట్టింది ఈ చిన్న పత్రికలె అని విజయ్ అన్నారు, బిఆర్ఎస్ ఓటమికి యూట్యూబ్ ఛానల్స్ కారణమని స్వయానా కేటీఆర్ అన్నారనీ, మనలో ఐకమత్యం చాలా అవసరమని, మనం తలుచుకుంటే ఏదైనా చేయగలమని, కేవలం పదుల సంఖ్యలో ఉన్న పెద్ద పత్రికలు చానల్స్, వందల సంఖ్యలో ఉన్న యూట్యూబ్ న్యూస్ చానల్స్ మరియు ఈ పేపర్స్ విలేకరులని అణిచివేయడం సరికాదని, మేం తలుచుకుంటే , నాయకుల అవినీతిని వారి బాగోతాలని క్షణాల్లో బయటపెట్టగలమని, రానున్న కాలంలో జాతీయ అధ్యక్షులు తాడెం రాజు ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటనలు చేసి విలేకరులని , ఒక తాటి పైకి తీసుకువచ్చి, వారి సమస్యల కోసం పోరాడుతామని ఏడిజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ నారమల్ల ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు....

**తొలి అక్షరం/బెజ్జంకి, అక్టోబర్ 31 : అక్టోబర్(31)** రోజున మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా బెజ్జంకి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. (AMC) చైర్మన్ పులిక్రిష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, డైరెక్టర్ రాజు, జెల్ల ప్రభాకర్, రొడ్డ మల్లేశం, లింగాల శ్రీనివాస్, షాదిక్, మధు, శంకర్, సంతోష్, శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.